ప్రజాశక్తి

సోమవారం 2 డిసెంబర్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

- సిపిఎం జిల్లా ప్రథమ మహాసభ తీర్మానం
- పార్టీ జిల్లా కార్యదర్శిగా గంగయ్య ఏకగ్రీవ ఎన్నిక

5లో

అన్నదాతల అగచాట్లు

- ప్రతి ఏటా తుపాన్లతో మునుగుతున్న పంటలు
- పంట చేతికి వచ్చే సమయంలో వర్షార్పణం
- అరకొరగానే ధాన్యం కొనుగోళ్లు



ఈదురు గాలులకు నేలకొరిగిన వరి పైరు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అన్నదాతకు ప్రతి ఏటా అగచాట్లు తప్పడం లేదు. ప్రతి ఏటా తుపాన్ల కారణంగా పంటలు మునుగుతున్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు ముంచేస్తున్నాయి. ధాన్యం కొనుగోళ్లు కూడా అరకొరగానే ఉండటంలో వరి రైతులు కష్టనష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

జిల్లాలో ఖరీఫ్‌లో ముందుగా బోర్ల ఆధారంగా వేమూరు నియోజకవర్గంలోని అమృతలూరు, చండూరు, కొల్లూరు మండలాల పరిధిలో వరిసాగు చేస్తారు. కొమ్మమూరు కాలువ ద్వారా పంటల సాగుకు నీటి విడుదల జరిగిన అనంతరం భట్టిప్రోలు, రేపల్లె, నగరం, చెరుకుపల్లి, బాపట్ల ప్రాంతాల్లో వరి పైరును సాగు చేస్తారు. సాధారణంగా నవంబర్ చివరి వారం నుంచి వరి కోతలు మొదలవుతాయి. జిల్లాలో ఖరీఫ్‌లో సుమారు 2.21 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఐదు లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనాగా ఉంది. ఇందులో ప్రభుత్వం ప్రస్తుతం జిల్లాలో సుమారు 50 వేల ఎకరాలలో వరి పైరు కోతకు సిద్ధంగా ఉంది. మరో లక్షన్నర ఎకరాల్లో వరి పైరు కంకులు పోసుకొని కొద్ది రోజుల్లో కోతకు సిద్ధమయ్యే దశలో ఉంది. గత సెప్టెంబరులో సంభవించిన వరదల కారణంగా జిల్లాలో సుమారు 70 వేల ఎకరాల్లో వరిపైరుకు నష్టం వాటిల్లింది. ఇప్పుడు కూడా మరోసారి పంట చేతికి అందివచ్చే దశలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు కోతకు వచ్చిన వరి ధాన్యం నూర్పిళ్లు జరిపేందుకు సిద్ధమయ్యారు. జిల్లాలో 151 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోళ్లు జరిపేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమాయత్తమైంది. ఈ ఖరీఫ్‌లో 50 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకుంది. అయితే ఈ లోపు తుఫాను రాకతో అప్రమత్తమయిన రైతులు పొలాల్లోనే ధాన్యం తెగనమ్ముకునేందుకు సన్నద్ధమయ్యారు. ఇందుకోసం రైతులు కంబైన్డ్ హార్వెస్టర్లను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించారు. గతంలో ఎకరా కోతకు రూ.2500 తీసుకొనేవారు. ఇప్పుడు డిమాండ్ పెరగడంతో పాటు వర్షంతో తడిచిన పొలంలో ధాన్యం నూర్పిడికి గంటన్నర సమయం తీసుకుంటుంది. ఈ కారణంగా ఎకరం నూర్పిడికి రూ.4,500 వరకు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కంబైన్డ్ హార్వెస్టర్లు అందుబాటులో లేక రైతులు కూలీలతో వరికోతలు పూర్తి చేసి.. అప్పటికప్పుడే కుప్పలు ▶ 2లో

కందికి పురుగు బెడద

- పంట చేతికందటం కష్టమే..
- ఆందోళనలో రైతులు



పురుగు పట్టిన కంది తోట



పంటకు పట్టిన పురుగు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో గల యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఖరీఫ్‌లో వర్షాధారం కింద సాగు చేసిన కంది పంట పూత, పిందె, కాయ దశల్లో ఉంది. ఈ ఏడాది సాధారణ సాగు కంటే విస్తీర్ణం కొంత మేరకు పెరిగింది. కానీ ఏ పంటా రైతుకు దక్కలేదు. కంది పంటపై ఆశలు పెట్టుకున్న తరుణంలో వర్షాభావం వెంటాడుతోంది. పంటకు పురుగు ఆశించి తీవ్ర నష్టం కలిగించింది. ఒక వైపు బెట్ట పరిస్థితులు, మరోవైపు ఆశించిన పురుగును అదుపు చేసేందురు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో రైతులు డీలర్లను ఆశ్రయించి పురుగు నివారణకు మందులు కొనుగోలు చేసి రసాయన మందులు పిచికారీ చేయాల్సి వస్తోందని అన్నదాతలు వాపోతున్నారు.

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం మండలంలో 2200 ఎకరాలు, పుల్లలచెరువు మండలంలో 1980 ఎకరాలు, త్రిపురాంతకం మండలంలో 1760 ఎకరాల్లు, పెద్దదోర్నాల మండలంలో 660 ఎకరాలు, పెద్దారవీడు మండలలంలో 1250 ఎకరాలు చొప్పున కంది పంట సాగైంది. పంటలను సాగు చేసుకునేందుకు సేద్యం, విత్తనం, నాటడం, తెగుళ్ల ఉధృతికి మందులు పిచికారి చేయడానికి ఇలా మొత్తం పెట్టుబడి రూపంలో ఎకరాకు రూ.25 వేలు చొప్పున పెట్టారు.

తెగుళ్ల ఉధృతి..

ప్రధానంగా కంది పంటకు మారుకా మచ్చులు, కాయ తొలుచు పురుగు, ఎండు తెగులు, వెర్రి తెగులు ఆశించాయి. వాటిలో మచ్చల పురుగు ఉద్ధతి ఎక్కువగా ఉంది. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పూత దశలో పూలను గూడుగా చేసి ▶ 2లో

పెట్టుబడంతా పురుగుల పాలు

రామావత్ బాలు నాయక్, రైతు మెట్టబోడు తాండా

మూడెకరాల్లో ఏక పంటగా కంది సాగు చేశా. పిందె దశలో ఉంది. కంది పంట దిగుబడి వస్తుందని ఆశలు పెట్టుకున్నా. ఈ సమయంలో వర్షం జాడలేక ఎండుతోంది. మరోవైపు మచ్చల పురుగు ఎక్కువ ఆశించింది. మూడుసార్లు రూ.15 వేలు వెచ్చించి రసాయన పురుగు మందులను పిచికారీ చేశా. అయినా అదుపులోకి రాలేదు. పంట చేతికందే ఆశలు వదులుకున్నా. పెట్టుబడంతా పురుగుల పాలైంది.

పురుగు నివారణకు చర్యలు

నీరజ, ఏడీఏ, యర్రగొండపాలెం



కంది పంటకు మారూకా మచ్చల పురుగు ఆశించింది. అక్కడక్కడ పచ్చ పురుగు కూడా ఆశించింది. పంట పూత నుంచి కాయ దశలో ఉంది. వీటి నివారణకు వేప నూనె పిచికారీ చేయాలి. అలాగే పూత దలో ఉంటే హెక్టారుకు క్లోరో పైరోపాస్ 2.5 లీటర్లు, పూత, కాయ దశలో ఉంటే క్వినాల్పాస్ 2.0 మిలీ, లేక ఆసిపేట్ 1000 గ్రాములు 750-1000 లీటర్ల నీటిలో కలిపి హ్యాండ్ కంప్రెషన్ స్ప్రేయర్‌తో పిచికారీ చేయాలి. ఇలా చేస్తే పురుగు ఉధతిని నివారించుకోవచ్చు.



ఎయిడ్స్ అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి

- ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎయిడ్స్. నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద ఎయిడ్స్ అవగాహన ర్యాలీని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుంచి నెల్లూరు బస్టాండ్ మీదుగా అంబేద్కర్ భవనం వరకు జరిగింది. ర్యాలీలో సుమారు 1000 మంది పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ:గా ఎంపి మాగుంట మాట్లాడుతూ హెచ్ఐవి / ఎయిడ్స్ ఏ ఒక్కరి సమస్య కాదని, అందరి సమస్యగా పరిగణించాలన్నారు. ఎయిడ్స్ నివారణకు జాతీయ స్థాయిలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ విభాగం, రాష్ట్ర స్థాయిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లా స్థాయిలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగాలు పని చేస్తున్నాయన్నారు. ఈ సంస్థలు అందిస్తున్న సేవలను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జమున మాట్లాడుతూ సాధారణంగా 15 నుండి 49 సంవత్సరాల వయస్సు కలిగినవారు హెచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధి కి గురవుతున్నారన్నారు. యువకులు ఈ వ్యాధి బారిన పడటంతో వారి కుటుంబం, సమాజం, దేశ ప్రభావం చూపుతుందన్నారు. వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా ఏఆర్‌టి మందులను ఇస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్యామ్ బాబు, డాక్టర్ బాలాజీ నాయక్, ఇన్‌చార్జి డిఎంహెచ్ఒ డాక్టర్ పి.పద్మజ, ఏఆర్‌టి ఎస్ఎంఒ డాక్టర్ శామ్యూల్, డిఎన్ఎం డాక్టర్ శ్రీవాణి ప్రసంగించారు.

అన్నదాతల అగచాట్లు

(మొదటిపేజీ తరువాయి)

వేసే ప్రయత్నం చేశారు. తుఫాను ప్రభావంతో రైతులు కల్లాలోనే ధాన్యం అమ్ముతున్న క్రమంలో వ్యాపారులు కొనుగోలు ధర తగ్గించారు. 75 కిలోల ధాన్యాన్ని రూ.1400 కొంటున్నారు. ప్రభుత్వం 75 కిలోల కామన్ రకం ధాన్యంకు రూ.1,725, గ్రేడ్ ఏ రకం ధాన్యంకు రూ.1,740 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. రైతులు నూర్పిడి మిషన్లు తెప్పించి ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం వాయుగుండం ప్రభావంతో ఈదురుగాలులకు కోతకు వచ్చిన వరి పైరు నేల కొరుగుతోంది. కంకె పోసుకుని గింజ గట్టిపడుతున్న వరి కూడా నేలకు ఒరిగే ప్రమాదం ఉంది.

'కంది'కి పురుగు బెడద

(మొదటిపేజీ తరువాయి)

లోపలి పిండి పదార్థాలను తింటుంది. పిందెలు, కాయలు, తయారయ్యేటప్పుడు దగ్గరకు చేర్చి, పిందెలకు, కాయలకు రంధ్రం చేసి లోపల గింజలను తింటాయి. దీంతో ఎక్కువగా పంట నష్టం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పెట్టిన పెట్టుబడులు కూడా తీరేలా లేవని కంది రైతులు ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



ఎంతో కాలంగా రోడ్డుపై ఉన్న గుంత

ఆర్అండ్‌బి రోడ్డుపై గుంత

అవస్థల్లో ప్రయాణికులు

ప్రజాశక్తి-పీసీపల్లి

ఆర్అండ్‌బి రోడ్డుపై కొన్ని సంవత్సరాలుగా ఓ పెద్ద గుంత ఉంది. దాని వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా రాత్రిపూట వేగంగా వచ్చే ప్రయాణికులు కచ్చితంగా ఆ గుంత వద్ద ప్రమాదానికి గురవుతున్నారు. కనిగిరి కందుకూరు ఆర్అండ్‌బి రోడ్డులో రామాపురం సచివాలయం సమీపంలో ఓ పెద్ద గుంత ఉంది. గత మూడు సంవత్సరాలుగా కనిగిరి కందుకూరు రోడ్డును డబుల్ లైన్ రోడ్డుగా నూతనంగా ఏర్పాటు చేసినప్పటికీ ఈ గుంతను మాత్రం పూడ్చలేదు. ఈ గుంత గతంలో మాదిరే శతాబ్దంగా ఉంది. అందువలన ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. సుమారు 8 అడుగున వెడల్పున ఆరు అడుగులు పొడుగు రోడ్డు మధ్యలో ఉంది. గతంలో ఈ గుంత దగ్గర ప్రమాదాలు జరిగిన సంఘటన కూడా ఉన్నాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాల కూడా గుంత వద్దకు వచ్చేసరికి ఢీ కొట్టిన సంఘటనలు కూడా జరిగాయి. ఈ విధంగా ఇది ప్రమాదకరంగా ఉంది. గతంలో సింగిల్ లైన్ రోడ్డులో ఉన్నప్పుడు ఈ గుంత మరమ్మతులకు నోచుకోలేదు. ప్రస్తుతం డబల్ లైన్‌గా మారిన తర్వాత కూడా ఈ రోడ్డుకు మరమ్మతులకు నోచుకోలేదు. ఈ గుంతను నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎండ్లూరులో ముగిసిన అన్నదానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని ఎండ్లూరు గ్రామంలోని అంకమ్మ తల్లి దేవస్థానంలో గురుస్వామి ఉప సర్పంచ్ కుంచాల అంజయ్య – వెంకట మారుతీదేవి దంపతులు ఆధ్వర్యంలో గత 30 రోజులుగా నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాముల అన్నదాన వేడుకలు ఆదివారంతో ముగిశాయి. గురుస్వామి కుంచాల అంజయ్య ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుంచి గ్రామంలో స్వచ్ఛందంగా అయ్యప్ప తదితర మాలలు ధరించిన భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం ప్రారంభం నవంబర్ రెండో తేదీ నుంచి అయ్యప్ప స్వాములకు అన్నదాన వేడుకలను గురుస్వామి అంజయ్య ప్రారంభించారు. కార్తీక మాసం ముగింపు డిసెంబర్ 1వ తేదీన అన్నదాన వేడుకలను ముగించారు. గత 30 సంవత్సరాల నుంచి కుంచాల అయ్యప్ప మాలను ధరిస్తున్నారు. కార్తీకమాసం ముగింపు సందర్భంగా గురుస్వామి అంజయ్య, ఉప సర్పంచి మారుతీదేవి దంపతులను భక్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎల్ రామాంజనేయులు, డి శ్రీనివాసరావు, జడ్పిటిసి దుంపా రమణమ్మ, మాజీ ఎంపీపీ దుంపా చెంచిరెడ్డి దంపతులు, గ్రామ సర్పంచి ఎస్ పుల్లయ్య, ఎంపీటీసీ కే వెంకటేశ్వరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి, అయ్యప్ప భక్తులు కే లక్ష్మయ్య, ఏ సురేష్, కే సుధాకర్, సతీషు, ఎస్ కొండలరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బస్టాండ్ సెంటర్లో నిరసన తెలియజేస్తున్న మహిళలు

హింసకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని ఐద్వా మండల కార్యదర్శి ఎన్ మాలతి పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలను అరికట్టాలని కోరుతూ ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో మహిళలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై, చిన్నారులపై నేరాలు ఘోరాలు జరగడం శోచనీయమని అన్నారు. దేశంలో ఏదో ఒక ప్రాంతంలో ప్రతి రోజూ అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రం మద్యం, మత్తుపదార్థాలకు నిలయంగా మారిందని అన్నారు. మద్యం మత్తు పదార్థాల కారణంగా అత్యాచారాలు దాడులు, దౌర్జన్యాలు పెరిగేందుకు దారి తీస్తున్నాయని అన్నారు. మద్యం, మత్తు పదార్థాలను నిషేధించాలని, హింసను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై హింసను వ్యతిరేకించే వారందరూ ఐద్వా కార్యక్రమాలను బలపరచాలని, భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఐద్వా నాయకురాలు కే బుజ్జి అధ్యక్షత వహించగా నాయకులు ఎస్కే నాగూర్ బీ, కే లక్ష్మీ ఎస్ మేఘన తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VENKAT SAINAVYASRI Daughter of No.15151603A, Rank:HAV, Name MUTHUMULA BALA VENKATA REDDY Resident of Kalvapalli Village, Racherla Mandal, Prakasam District, Andhra Pradesh. Have changed my name from VENKAT SAINAVYASRI to M VENKAT SAI NAVYA SRI My date of Birth 10-10-2007 as per affidavit dated 30-11-2024 before Public Notary, Giddalur.

CHANGE OF NAME & DOB

I, P RAJESWARI Wife of No.15151603A, Rank:HAV, Name MUTHUMULA BALA VENKATA REDDY Resident of Kalvapalli Village, Racherla Mandal, Prakasam District, Andhra Pradesh. Have changed my name from P RAJESWARI to MUTHUMULA RAJESWARI My date of Birth 27-06-1985 as per affidavit dated 30-11-2024 before Public Notary, Giddalur.

CHANGE OF NAME

I, RAJESWARI Wife of No.6931947X,Rank:Ex HAV,Name M GURUPRASAD Resident of 8-17-201, Teachers colony, Giddalur Vill & Post, Giddalur Mandal, Prakasam District, Andhra Pradesh. Have changed my name from RAJESWARI to MEKANABOINA RAJESWARI My date of Birth 06-06-1978 as per affidavit dated 30-11-2024 before Public Notary, Giddalur.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 100/2024

వై.అనంత సుబ్బారావు ..... వాది

వర్సెస్

తోట శేషయ్య చనిపోయినందున వారసులు
1. తోట రమణమ్మ
2. తోట కార్తిక్
3. తోట సుష్మ
4. తోట సౌమ్య .... ప్రతివాదులు

టు,
3. తోట సుష్మ, తండ్రి: శేషయ్య (లేట్),
వయసు: 30 సం॥, హిందూ,
ఫ్లాట్ నెం: 503, బృందావనం అపార్ట్‌మెంట్,
1వ వార్డు, మార్కాపురం–523316, ప్రకాశం జిల్లా.
4. తోట సౌమ్య, తండ్రి: శేషయ్య (లేట్),
వయసు: 28 సం॥, హిందూ,
ఫ్లాట్ నెం: 503, బృందావనం అపార్ట్‌మెంట్,
1వ వార్డు, మార్కాపురం– 523316.

ఈ నెంబరు వాది దావా ప్లెయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేసినందున సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 16–12–2024వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా : 16–12–2024

టి.శివప్రసాద్
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజ శ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P: 12/2024

1)షేక్ అమీన్ గారి రేష్మ భర్త
షేక్ మహమ్మద్ తాజుద్దీన్,
వయసు సుమారు 37 సంవత్సరాలు,
ముస్లిం, నివాసి 1–15–18,
గిద్దలూరు పోస్ట్ మరియు మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2)షేక్ మహమ్మద్ జాఫర్ సిద్దిక్
తండ్రి షేక్ మహమ్మద్ తాజుద్దీన్,
వయసు సుమారు 4 సంవత్సరాలు,
ముస్లిం, నివాసి 1–15–18,
గిద్దలూరు పోస్ట్ మరియు మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
(రెండవ పిటిషనర్ మైనర్ అయినందు వలన మొదటి పిటిషనర్ తల్లి మరియు నేచురల్ గార్డియన్ అయినందు వలన తానూ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.) .. పిటిషనర్లు

వర్సస్

NIL .. రెస్పాండెంట్

జనరల్ నోటీసు

మొదటి పిటిషనర్ భర్త లేట్ షేక్ మహమ్మద్ తాజుద్దీన్ గారు శానిటేషన్ వర్కర్ (పారిశుధ్య కార్మికుడు), పనిచేస్తూ చనిపోయారు, ఆయన చనిపోయేనాటికి ఆయనకు 1వ పిటిషనర్ తో వివాహం అయి ఉన్నది. వారిద్దరికీ ఒక సంతానం 2వ పిటిషనర్, 1వ పిటిషనర్ తన భర్త మరణానంతరము తానూ మరియు తన కొడుకు డెత్ బెనిఫిట్స్ పొందుటకు ఇద్దరు పిటిషనర్లు వారసులుగా డిక్లేర్ చేయుటకు వారసత్వ సర్టిఫికేట్ కొరకు పై S.O.P ను మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటీషన్ ను పిటీషనరు దాఖలు చేసినందున ఇందు విషయమై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల తేది 06–12–2024 పైకోర్టులో ఉదయం 10–00 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై వారి అభ్యంతరములు తెలుపుకొన వచ్చును. లేని యెడల మీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించ బడనని ఖండితంగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01–12–2024 ఇట్లు

శ్రీ షేక్ యాసిన్ బాషా,
పిటిషనర్ల తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం : **9346513649**

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయింది

ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్ రాజా పానగల్ రోడ్డు లో కాపురం ఉంటున్న రావూరి సుష్మ ప్రియ భర్త సత్య శ్రీధర్ నేను తేది : 25–11–2024న హైదరాబాద్ కు వెళ్ళుటకు మా ఇంటి నుండి ఆటో లో బస్టాండ్ వద్దకు వెళ్లాను అక్కడ ఒరిజినల్ డాక్యుమెంట్ ఉన్న బ్యాగు జారి పోయినది, ఆర్టీసీడిపో చుట్టుపక్కల అంతా వెతికిననూ కనిపించలేదు.ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిస్టర్ అయినది ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 6595/2016 కావున ఒరిజినల్ డాక్యుమెంట్ దొరికిన వారు ఈ క్రిందిఫోన్ నెంబర్ గాని, చిరునామాకు గాని, తెలియపరచ వలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
రావూరి సుష్మ ప్రియ,
భర్త సత్య శ్రీధర్ ,
9వ లైన్, డోర్ నెంబర్ **5–1–9(47)**
రాజా పానగల్ రోడ్డు
ఒంగోలు
సెల్ : **9133198819**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 101/2023

పులి వర ప్రసాద్ మరియు ఒకరు ..వాదులు

వర్సస్

చుంచు వెంకట సుధాకర్ మరియు
పద్నాలుగు మంది .. ప్రతివాదులు

టు,

ప్రతివాదుల చిరునామా

2వ (ప్రతివాది) సెట్లం వెంకటేశ్వర్లు తండ్రి లేటు సెట్లం యోగయ్య, వయసు సుమారు 45 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, నివాసం చిన్న కంభం పోస్ట్ మరియు గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.
3వ (ప్రతివాది) సెట్లం లీలావతి భర్త లేటు పూర్ణ చంద్ర రావు, వయసు సుమారు 40 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, నివాసం చిన్న కంభం పోస్ట్ మరియు గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.
5వ (ప్రతివాది) తోట అంకయ్య తండ్రి చెన్నయ్య, వయసు సుమారు 59 సంవత్సరాలు, హిందూ, పెన్షనర్, నివాసం చిన్న కంభం పోస్ట్ మరియు గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.
8వ (ప్రతివాది) జలపాటి శ్రీనివాసులు తండ్రి పుల్లయ్య, వయసు సుమారు 75 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, నివాసం చిన్న కంభం పోస్ట్ మరియు గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.
9వ (ప్రతివాది) జలపాటి విజయ్ కుమార్ తండ్రి పుల్లయ్య, వయసు సుమారు 65 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, నివాసం చిన్న కంభం పోస్ట్ మరియు గ్రామం, కంభం మండలం, ప్రకాశంజిల్లా.
14వ (ప్రతివాది) సెట్లం ఏడుకొండల వెంకట రమణ తండ్రి వెంకట సుబ్బయ్య, వయసు సుమారు 56 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, నివాసం పోరుమామిళ్ల గ్రామం, చిన్న కంభం పోస్ట్, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లెంటు పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 12 తేదీ డిసెంబర్ నెల 2024 సం.లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 01–12–2024 ఇట్లు

శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం : **9346513649**

సాగర్ కాలువలకు మరమ్మతులేవీ..?

- గండ్లతో వృథాగా పోతున్న నీరు
- పిచ్చి మొక్కలతో నీటి ప్రవాహానికి అంతరాయం
- చివరి భూములకు అందని నీరు
- రైతులకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

నాగార్జున సాగర్ కాలువలు రైతులకు వరం. లక్షలాది లోగిళ్లలో వెలుగులు నింపుతూ అమూల్యమైన జలం వథా పోకుండా చివరి ఎకరాకు నీరు చేర్చుతున్నాయి. ప్రపంచ బ్యాంకు అందించిన రూ.680 కోట్ల నిధులతో 2008 నుంచి 2016 వరకు ఉమ్మడి జిల్లాలోని ప్రధాన మేజరు, మైనరు కాలువలను ఆధునికీకరించారు. 2019లో జగన్ ముఖ్యమంత్రి అయ్యాక వాటి మరమ్మతులకు అయిదేళ్లలో చిల్లిగవ్వ కూడా మంజూరు చేయలేదు. దీంతో కాలువలు శిథిలం అయ్యాయి. చిల్లచెట్లతో నిండిపోయి అప్పట పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి.

ప్రకాశం జిల్లాలోని సాగర్ ప్రధాన కాలువల పరిస్థితి దయనీయంగా మారింది. జగన్ హయాంలో ఇవన్నీ పిచ్చి మొక్కలతో అడవిని తలపించాయి. గండ్లు పడి అధ్వానంగా తయారయ్యాయి. కొన్నిచోట్ల సిమెంట్ కట్టడాలు పగిలిపోవడంతో నీరంతా వాగుల పాలైంది. మొత్తంగా పరిశీలిస్తే వైసిపి ప్రభుత్వ హయాంలో సాగునీటి రంగం నిర్వీర్యమైంది. ఫలితంగా దిగువ రైతులకు నాలుగేళ్లపాటు కడగండ్లు మిగిలాయి. జిల్లాలో 97 మైళ్ల మేర ప్రధాన కుడి కాలువతో పాటు దర్శి, పమిడిపాడు, ఒంగోలు బ్రాంచి కాలువలు విస్తరించి ఉన్నాయి. మరో 585 మైళ్ల మేర మేజర్, మైనర్ కాలువలు ఉన్నాయి. 10 డీసీలు, 97 సాగునీటి సంఘాలు ఉన్నాయి. జిల్లాలో వాటి పరిధిలో 2,55,699 ఎకరాలు ఉన్నాయి. అందులో మాగాణి 1,03,123, మెట్ట 1,52,576 ఎకరాల ఆయకట్టు ఉంది. ఆధునికీకరణ పనుల తర్వాత వైసిపి పాలనలో కాలువల నిర్వహణ మరిచారు. దీంతో ప్రధాన కాలువతో పాటు బ్రాంచి కాలువలు, మేజర్, మైనర్ కాలువలు అధ్వానంగా మారాయి. పిచ్చి, కంప పెరిగి కాలువ కరకట్టలు, అడవిని తలపిస్తున్నాయి. అనేకచోట్ల సిమెంటు కాంక్రీటు లైనింగ్ దెబ్బతినడంతో కాలువల ఛిద్రమయ్యాయి. నీరంతా వథాగా పోతుంది. చివరి ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.




గతంలో నిండుకుండలా ప్రవహిస్తున్న సాగర్ ప్రధాన కాలువ

మరమ్మతులు చేస్తేనే..

వైసిపి ఐదేళ్ల పాలనలో లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించే సాగర్ కాలువల మరమ్మతుల ఊసే ఎత్తలేదు. అంతకుముందు కాంగ్రెస్, టిడిపి హయాంలో రూ.680 కోట్లు వెచ్చించి ఆధునికీకరణ పనులు చేపట్టారు. ఆ తర్వాత మరమ్మతులు చేపట్టలేదు. దీంతో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. నీటి విడుదల సమయంలో కాలువకు గండ్లు పడి వథాగా నీరంతా వాగుల పాలవుతోంది. అత్యవసర పనులకూ రూపాయి నిధులు మంజూరు చేయలేదు. ఈక్రమంలో చివరి భూములకు సాగు నీరు అందడం లేదు. పలుచోట్ల సిమెంటు కాంక్రీటు లైనింగ్ ధ్వంసమైంది. సాగర్ ప్రధాన కాలువ కరకట్ట లోపల ఇరు వైపులా అంచుల వెంట పిచ్చి చెట్లు పెరిగాయి. వాటి వేర్లు సిమెంటు కట్టడాల్లోకి చొచ్చుకొని పోతుండటంతో లైనింగ్ నెర్రెలిస్తుంది. ప్రధాన కాలువ కరకట్టల వెంట పిచ్చి చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయి. దీంతో నీటి సరఫరా పర్యవేక్షణకు రాకపోకలు సాగించే సిబ్బందికి తీవ్ర ఆటంకంగా మారింది. ఖరీఫ్ ప్రారంభమై కాలువలకు నీరొచ్చే సమయానికి నూతనంగా కొలువు తీరిన కూటమి ప్రభుత్వం కాలువల గట్లపై పిచ్చి కంప తొలగించి, అత్యవసర పనులు చేపడతారని రైతులు ఆశిస్తున్నారు.



ప్రధాన కాలువ లోపలి అంచు లైనింగ్‌లో పెరిగిన పిచ్చిచెట్లు



ధ్వంసమైన సిమెంట్ కాంక్రీటు లైనింగ్

ఈ పాపం ఎవరిది..?

- ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ
- ముందుకు కదలిని వర్షపునీరు
- ప్రజలు తప్పని కష్టాలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి -శింగరాయకొండ

ఎవరో చేసిన పాపం ప్రజలకు శాపంగా మారింది. ఆక్రమణల కారణంగా వారు పడుతున్న ఇబ్బందులు చెప్పలేనివి. వర్షం పడితే చాలు వీరికి నరకం కనిపిస్తోంది. ప్రభుత్వ స్థలాలు ఎక్కడికక్కడ ఆక్రమణలకు గురయ్యాయి. ఫలితం వర్షపునీరు ముందుకు వెళ్లే మార్గం కనిపించడం లేదు. ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. అయినప్పటికీ అధికారుల్లో చలనం కనిపించడం లేదు. శింగరాయకొండ ఆర్‌టిసి బస్టాండ్‌కు నాలుగు వైపుల స్థలం ఆక్రమణలకు గురయ్యింది. దీంతో వర్షం పడినప్పుడల్లా బస్టాండ్‌లోకి నీరు భారీగా చేరుతోంది. చెరువును తలపిస్తోంది. తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వర్షం నీంతా బస్టాండ్ ఆవరణలోకి చేరింది. దీంతో బస్టాండ్ ప్రాంగణం చెరువును తలపించింది. దీంతో బస్సులు ఎక్కేందు, దిగి లోనికి వచ్చేందుకు ప్రయాణికులు అనే అవస్థలకు గురయ్యాడు. గంత్యరం లేక మురుగునీటిలో అవస్థలు పడ్డారు. బస్టాండ్‌కు నలుదిక్కుల స్థలం ఆక్రమణకు గురైంది. ఆక్రమణదారులు మట్టితోలి మెరక చేశారు. ఫలితంగా నీరు ముందుకు వెళ్లే మార్గంలేక బస్టాండ్ ఆవరణలో నిలిచింది. ప్రయాణికులు అవస్థలకు గురయ్యారు. ఇది ఇలాగుంటే కనుమళ్ల చెరువుకు నీటిని సరఫరా చేసే కాలువను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించారు. మట్టితోలి పూడ్చారు. దీంతో నీరు ముందుకు వెళ్లే మార్గం లేకుండా పోయింది. ఫలితంగా ఆనీరంతా గురుకుల పాఠశాల ప్రాంతం నుంచి బాలాజీ నగర్ మీదుగా జాతీయ రహదారిపైకి చేరింది. నీరు ఎక్కువ కావడంతో సమీప గృహాల్లో పెద్దఎత్తున చేరింది.దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఇళ్లలోంచి బయటకు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీరంతా కాలువ ద్వారా కనుమళ్ల చెరువులోకి చేరాలి ఉంది. కందుకూరు రోడ్డులోని జాతీయ రహదారి పక్కనే ఉన్న స్థలం కొందరు ఆక్రమించారు. మట్టితోలి కాలువను పూడ్చారు. ఇక నీరు ముందుకు వెళ్లే మార్గం లేక ఇళ్లలోకి చేరింది. ఆ నీటిలోనే ప్రజలు అవస్థలు పడ్డారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికావడం వల్లే తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తమ ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి, నీరు ముందుకు వెళ్లేందుకు విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు కోరుతున్నారు.



చెరువు నీరు వెళ్లే కల్వర్టు ఆక్రమణకు గురికావడంతో ఇళ్లలోకి చేరిన నీరు



ఆర్‌టిసి బస్టాండ్‌లో నిలిచిన వర్షపు నీరు



అన్నదానికి హాజరైన మాలధారణ దారులు

నిత్య అన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల కేంద్రమైన పెద్దదోర్నాలలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం నుంచి నిత్యఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప భక్తులకు, శ్రీశైలం వెళ్లే భక్తులకు, ప్రజలకు అన్నదానం చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని జనవరి 11 వరకూ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నలగాటి శివకోటేశ్వరరావు, ఆలయ ధర్మకర్త బొగ్గరపు మణికంఠ, శేఖర్, ఆలయ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఫాగింగ్ చేయిస్తాం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి కథనానికి స్పందన

యర్రగొండపాలెం మండల పరిధిలోని 18 పంచాయతీల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇఒఆర్‌డి ఈదుల రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో గత 30న పల్లెల్లో ఫాగింగ్ ఏదీ? అనే శీర్షికతో ఓ కథనం ప్రచురితమైంది. ఆ కథనాన్కిఇ స్పందించిన ఇఒఆర్డఇ ఈదుల రాజశేఖర్‌రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలో ఇటీవలే ఫాగింగ్ చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఫాగింగ్ మిషన్లకు రిపేరు చేయించి ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



మాగుంట విగ్రహానికి నివాళులర్పిస్తున్న సలీంబాషా

సుబ్బరామరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒంగోలు పార్లమెంట్ మాజీ సభ్యులు, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాగుంట కుటుంబ అభిమాని మాజీ ఎంపిటిసి షేక్ సలీం బాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్, బాలాజీనగర్, సుబ్బరామరెడ్డి నగర్‌కాలనీలోని మాగుంట విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సలీంబాషా మాట్లాడుతూ మాగుంట సుబ్బరామరెడ్డి ఎంపీగా ఉన్న సందర్భంగా ఇక్కడ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి అనేక మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. అదే విధంగా పెరల్ డిస్టలరీ ఫ్యాక్టరీలో మాగుంట సుబ్బారామరెడ్డి విగ్రహానికి కార్మికులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అన్నదానం నిర్వహించారు.

టంగుటూరు : ఒంగోలులోని ఎంపీ మాగుంట కార్యాలయంలో కీర్తిశేషులు, మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు సుబ్బారామరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల్పరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి , మాగుంట నిఖిల్‌రెడ్డి , టిడిపి నాయకులు కసుకుర్తి శ్రీధర్. చదలవాడ వేణు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న ఆనందబాబు

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామానికి చెందిన పచ్చిగల్ల రాజ కుమారి అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుండగా ఆమెకైన వైద్య ఖర్చులను సిఎం సహాయ నిధికి శాసన సభ్యులు నక్క ఆనందబాబు సిఫార్సు చేశారు. సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.1,09,487ను చెక్కు రూపంలో ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు ఉన్నారు.



వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రక్తనాళాల సమస్యపై బాధపడుతున్న 125మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిభిరంలో హైదరాబాదుకు చెందిన ఏషియన్ వాస్కులర్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. 125మందికి పైగా పరీక్షలు చేయించుకోగా వారిలో 50మందికి లేజర్ ట్రీట్మెంట్ అవసరమని గుర్తించారు. వీరందరిని సోమవారం హైదరాబాదు తీసుకువెళ్లి ఉచితంగా లేజర్ చికిత్స నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. శిభిరంలో డాక్టర్ సోమాచార్యులు, డాక్టర్ కీర్తి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు విస్సంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



టిడిపి సభ్యత్వం నమోదు చేస్తున్న బొమ్మిడి రామకృష్ణ

టీడీపీ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - నిజాంపట్నం

టిడిపి కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా టిడిపి సభ్యత్వ నమోదు చేసుకోవాలని రాష్ట్ర ఆగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. సభ్యత్వ నమోదుతో కార్యకర్తకు, వారి కుటుంబానికి ఒక భరోసా లభిస్తుందని తెలిపారు. శాశ్వత సభ్యత్వ నమోదుకు రూ.లక్ష, సాధారణ సభ్యత్వ నమోదుకు రూ.100 చెల్లించాలని అన్నారు. గతంలో ప్రమాద బీమా రూ.2లక్షలు ఉండగా ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచారని చెప్పారు. సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు. అందుచేత టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సభ్యత్వం నమోదు చేసుకోవాలని బొమ్మిడి రామకృష్ణ కోరారు.

ఏలూరికి విజనరీ లీడర్ అవార్డు

◆ లండన్ నుంచి ప్రతినిధి ద్వారా ఏలూరికి అందజేత ◆ ప్రజానేతకు అరుదైన అంతర్జాతీయ పురస్కారం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

బ్రిటిష్ పార్లమెంట్ వేదికగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ హానర్ ఇంగ్లాండ్ ప్రకటించిన విజనరీ లీడర్ అవార్డు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ఆదివారం చేరింది. లండన్ నుండి వచ్చిన తెలుగుదేశం ఎన్నారై ప్రతినిధి చింతలపూడి రామ్ అవార్డును ఎమ్మెల్యే ఏలూరికి అందజేశారు. గత నెల 15న లండన్ పార్లమెంట్ వేదికగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు విజనరీ లీడర్ అవార్డు ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి లండన్ పర్యటన వాయిదా వేసుకున్నారు. ఈ నేపథ్యంలో యూకె వ్యవహారాల తెలుగుదేశం ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరి తరఫున అవార్డు అందుకున్నారు. లండన్ నుంచి ఇండియాకు వచ్చిన తెలుగుదేశం ప్రతినిధి చింతలపూడి రామ్ అవార్డును ఎమ్మెల్యే ఏలూరికి అందజేశారు. ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కాంక్షించే ఏలూరికి అరుదైన గౌరవం దక్కింది. లండన్ వేదికగా ప్రజల అర్షద్వానాల మధ్య ప్రజా నేత సాంబశివరావుకు లండన్ పార్లమెంట్ అతిరథ మహారథుల సమక్షంలో అంతర్జాతీయ అవార్డు అందుకోవడం గర్వకారణమని రామ్ తెలిపారు. ఏలూరికి దక్కిన అరుదైన అవార్డు లండన్‌లో తెలుగు జాతిఖ్యాతిని పెంచిందని అన్నారు. అరుదైన అంతర్జాతీయ పురస్కారం రావడం పట్ల అసెంబ్లీ వేదికగా సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి, సభాపతి ప్రశంసించడం అరుదైన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.



అవార్డు అందజేస్తున్న ఎన్ఆర్ఐ రామ్

సమిష్టి కృషితో ఎయిడ్స్ నియంత్రణ

ప్రజాశక్తి - బాపట్ల

హెచ్ఐవి సోకిన వారికి ప్రభుత్వం అందించే వైద్య సేవలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి అవసరమైన ఔషధాలు అందించాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ వాణి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీ అనంతరం ఎయిడ్స్ నియంత్రణపై పలువురు వైద్యాధికారులు మాట్లాడారు. ఎయిడ్స్‌ను సమూలంగా రూపు మాపేందుకు ప్రజలు, ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల సమిష్టి సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి ఎస్ రోహిణి రత్నశ్రీ పాల్గొన్నారు.



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సభలో మాట్లాడుతున్న విజయమ్మ

పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చీరాల

కార్తీక మాస సముద్ర స్నానాలకు వచ్చే భక్తులు, పర్యాటకులు తీరంలో అప్రమత్తంగా ఉంటూ సముద్ర స్నానా లు ఆచరించి క్షేమంగా ఇంళ్లకు చేరు కోవాలని ఎంఎల్ఎ కొండయ్య సూచిం చారు. వాడరేవు సముద్ర తీరంలో ఆది వారం ఏర్పాటు చేసిన కార్తీక మాస ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం సముద్ర తీరంలో పర్యటిం చారు. సముద్ర స్నానాల కోసం వచ్చే పర్యటకులు నిర్ణయించిన ప్రాంతాల్లోనే స్నానం ఆచరిం చాలని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెరైన్, పోలీసులు తీరం వెంట పహారా కాస్తున్నారని అన్నారు. ఎవరైనా ప్రమాదవశాత్తు సముద్రంలో అలల తాకిడికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, పర్యాటకులు అధికారులకు సహకరించాలని అన్నారు. అనంతరం పర్యాటకుల భద్రతా ఏర్పాట్లపై పోలీసులతో కొద్దిసేపు చర్చించారు. ఆయన వెంట రూరల్ సిఐ శేషగిరిరావు, ఎస్సై వెంకటేశ్వర్లు ఉన్నారు.



తీరంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

విద్యార్థుల అభివృద్ధే 'శ్రీ గౌతమి' లక్ష్యం

ప్రతిభా పురస్కారానికి ఎనిమిది మంది ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దటమే శ్రీ గౌతమి విద్యా సంస్థల లక్ష్యమని కళాశాల డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు (ఎంవి) అన్నారు. స్థానిక శ్రీ గౌతమీ కళాశాల్లో పూర్వ విద్యార్థుల అభినందన సభ ఆదివారం నిర్వహించారు. 2021- 23 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలో అత్యధిక మార్కులతో ప్రతిభ కనబరిచిన పది మంది విద్యరులను అభినదించారు. తమ కళాశాల్లో చదివిన విద్యార్థుల్లో 10మంది ప్రతిభ పురస్కారానికి ఎంపికవటం ఎంతో గర్వకారణం అన్నారు. ఒక్కొక్కరికి ఏడాదికి రూ.58వేలు చొప్పున నాలుగేళ్ల పాటు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం వీరందరు వివిధ కళాశాలల్లో ఇంజనీరింగ్ చదువుతున్నారని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీతలైన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించడానికి తోడ్పడిన అధ్యాపకుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్‌వి శ్యామ్ ప్రసాద్, గణిత అధ్యాపకులు టివిఎల్ఎన్, కెమిస్ట్రీ అధ్యాపకులు వరప్రసాద్, ఎంఎస్ కాలేజీ డైరెక్టర్ కెవి, ఎఆ శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు

బాలికకు గిన్నిస్ వరల్డ్ రికార్డు

ప్రజాశక్తి - రేపల్లె

గిన్నిస్ వరల్డ్ రికార్డు వారి ఆధ్వర్యం లో హెలెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాప కులు దండింగి ఆగస్టీన్ మ్యూజికల్ కార్యక్రమం నిర్వహిం చారు. దీనిలో స్థానిక నేతాజీ మున్సిపల్ యుపి పాఠశాలలో 7వ తరగతి చదువు తున్న 5వ వార్డుకు చెందిన ఆలా మోషే లావణ్య ద్వితీయ పుత్రిక చిన్నారి అలా అమూల్య ఎలక్ట్రానిక్ కీబోర్డ్ మ్యూజిక్‌లో ప్రతిభ కనబర్చారు. 18 దేశాల నుండి ఒకే సామాజిక మాధ్యమం వేదికగా వెయ్యి మంది ఎలక్ట్రానిక్ మ్యూజికల్ కీబోర్డ్ వాయిద్య కారులు పాల్గొని రికార్డు సృష్టించారు. ఈ రికార్డు సృష్టించడానికి చిన్నారి అలా అమూల్య ఎన్నికై రికార్డ్ సొంతం చేసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని పలువురు ఆకాంక్షించి ఆశీర్వదించారు.



రికార్డు పొందిన అమూల్య



వృద్ధాశ్రమంలో భోజనం వడ్డిస్తున్న శ్రీనివాసరావు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - వేటపాలెం

తెలుగుదేశం నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ పుట్టిన రోజు సందర్భంగా దేశాయిపేట పంచాయితీ నీలకంఠాపురంలోని అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆదివారం అన్నదానం చేశారు. ఈసందర్భంగా తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు మాట్లాడారు. వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు మల్లేశ్వరి, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తి శివయ్య, బండారు మల్లికార్జునరావు, ఆట్ల సాయికృష్టారెడ్డి, చెన్నంశెట్టి దుర్గాప్రసాద్, మైనార్టీ నాయకుడు లాల్ అహ్మద్ పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్పి శ్రీనివాసరావు

పోలీస్‌స్టేషన్లో రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పోలీసు స్టేషన్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని రేపల్లె డిఎస్పి తుపాకుల శ్రీనివాసరావు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆదివారం తనిఖీ చేశారు. నిష్పక్షపాతంగా కేసులు నమోదు చేయాలని, రికార్డులు నిర్వహించాలని అన్నారు. కేసుల నమోదు కచ్చితంగా ఉండాలని ఎస్ఐని ఆదేశించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగులో ఉన్న కేసులను సత్వరం ఛేదించాలని చెప్పారు. కేసుల పరిష్కారానికి సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే పిర్యాదు దారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ట్రాఫిక్ నిర్వహణకు చర్యలు చేపట్టాలని అన్నారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. రికార్డుల నిర్వహణతోపాటు స్టేషన్ పరిసరాలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, ఎస్ఐ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించాలి

మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

ప్రజాశక్తి-మార్కాపురం




అన్నా వెంకట రాంబాబు

రాష్ట్రంలో ఎన్నో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాల మీద భారాలు వేయడమే పనిగా పెట్టుకుందని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అన్నా వెంకటరాంబాబు ధ్వజమెత్తారు. ఓ విధంగా చెప్పాలంటే ప్రజలను చంద్రబాబు వంచించారన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల నడ్డి విరిచేలా విద్యుత్ ఛార్జీలు వసూలు చేయాలనుకోవడం సరికాదన్నారు. ఎన్నికల ముందు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోమని సిఎం చంద్రబాబు చెప్పారన్నారు. విద్యుత్ ఛార్జీలు నామమాత్రంగా పెంచిన అప్పటి సిఎం జగన్‌ను కూటమి నేతలంతా తూర్పారబట్టారన్నారు. ఇప్పుడు ఎలా పెంచుతున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విధించనున్న రూ.15,485 కోట్ల భారాన్ని ప్రజలు ఎలా భరిస్తారన్నారు. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారని ఎద్దేవా చేశారు. అన్ని రకాల ధరలను పెంచారన్నారు. చంద్రబాబు ప్రజలపై బాదుడే బాదుడన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు తక్షణమే ఆపాలని అన్నా రాంబాబు డిమాండ్ చేశారు. ఒక్కో స్మార్ట్ మీటరు ఖరీదు రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుందన్నారు. ఆ మొత్తాన్ని వినియోగదారుడు వాయిదాల పద్ధతిలో చెల్లించేలా చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. సంక్షేమంపై ప్రభుత్వం మాట నిలుపుకోవాలన్నారు. ఎలాంటి భారాలు వేయడంకుండా చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు.

40 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-మార్కాపురం



పట్టుకున్న రేషన్ బియ్యం

మార్కాపురం పట్టణ సమీపంలోని ఇందిరమ్మ కాలనీ (ఫేజ్-2)లో ఓ ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 40 బస్తాల రేషన్ ఆదివారం పట్టుకున్నారు. తరలించేందుకు సిద్ధంగా ఉన్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

గ్రంథాలయంలో 'చదవటం మాకిష్టం'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



విద్యార్థులతో చదివిస్తున్న దృశ్యం

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 'చదవటం మాకిష్టం' కార్యక్రమం ఆదివారం ఉదయం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి గ్రంథాలయ సిబ్బంది కలిసి పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. తదుపరి కార్యక్రమానికి ఫ్యాకల్టీలుగా వచ్చిన జాలాది మోహన్ (వ్యక్తిత్వ వికాసకులు, ఉపాధ్యాయులు, కవి, రచయిత మరియు సోషల్ వర్కర్) పిల్లలకు నీతి కథలు చెప్పి, పిల్లలతో కూడా సొంతంగా కథలు చెప్పించారు. కార్యక్రమంలో మాస్టర్ ఇన్ కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ లింగిశెట్టి అశోక్ కుమార్, జాలాది మోహన్, గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్‌బాబు పాల్గొన్నారు.

200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని చిన్న పిఆర్‌సి తాండా అటవీ సమీపంలో ఆదివారం దాడులు నిర్వహించినట్లు యర్రగొండపాలెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉన్న రెండు ప్లాస్టిక్ డ్రమ్ముల్లోని 200 లీటర్ల బెల్లం ఊటను గుర్తించినట్లు తెలిపారు. వాటిని పారబోసి నాటుసారా బట్టీలను ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైప చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజల మనిషి మాగుంట సుబ్బరామరెడ్డి

- రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి
- ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామరెడ్డి ప్రజల మనిషి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి కొనియాడారు. ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపి మాగుంట సుబ్బరామరెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ, అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తొలుత రాంనగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో మాగుంట సుబ్బరామరెడ్డి చిత్రపటానికి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన కుమారులు యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, మాగుంట నిఖిల్ రెడ్డి, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సంస్మరణ సభకు సూపర్ మాజీ ఛైర్మన్ తాతా ప్రసాద్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ డిబివి స్వామి పూలమాల వేసి నివాళి అర్పించి.. మాట్లాడారు. మాగుంట సుబ్బరామరెడ్డి ఒంగోలు ఎంపీగా ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. మాగుంట ట్రస్ట్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మంత్రి అన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ మాగుంట కుటుంబంతో దామచర్ల కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, మాగుంట సుబ్బరామరెడ్డి, తమ తాత దామచర్ల ఆంజనేయులుతో సన్నిహితంగా ఉండేవారన్నారు. ఒంగోలు నగరంలో మంచినీటి ఎద్దడితో ప్రజలు అల్లాడిపోతుంటే మాగుంట సుబ్బరామరెడ్డి సొంత వాహనాలలో ప్రజల దాహార్తిని తీర్చారన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న ప్రజలకు దర్శి కాల్వ నుంచి నీటిని పొదిలి చెరువు ద్వారా ప్రజలకు అందించారన్నారు. టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చిన, విద్యాదానం చేసిన మహోన్నత వ్యక్తి సుబ్బరామరెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎపి టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మాజీ ఎమ్మెల్యేలు దివి శివరాం, బాచిన చెంచుగరటయ్య, కరణం బలరామకృష్ణమూర్తి, ఈదర హరిబాబు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి జిల్లా అధ్యక్షులు పి.శివారెడ్డి, డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ప్రసంగించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని అతిథులు ప్రారంభించారు. ఎంఎస్‌ఆర్ జూనియర్ కళాశాల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉమ్మడి కాశీనాథ్, ఎఎంసి మాజీ ఛైర్మన్లు అయినాబత్తిని ఘనశ్యాం, కామేపల్లి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు శింగరాజు రాంబాబు, టివి శ్రీరామమూర్తి, బండారు మదన్, మేడికొండ మోహనరావు, బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగ నాయకులు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.



సుబ్బరామరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట



యోధ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

గ్రామీణ యువతుల్లో ఆలోచనను రేకెత్తించే 'యోధ'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గ్రామీణ యువతులలో ఆలోచనలను రేకెత్తించి వారిని భవిష్యత్తు తరాల 'యోధ'లుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ కమిటీ సభ్యురాలు పి.రాజ్యలక్ష్మి తెలిపారు. ఒంగోలు ఎంసిపి భవన్‌లో యోధ కథాసంపుటి పరిచయ సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ కట్టుబాట్లు, సంప్రదాయాలు విసురుతున్న అనేక సవాళ్ల మధ్య మహిళగా జీవించడమే ఒక గొప్ప సవాల్‌గా మారిందన్నారు. ఆధునిక జీవితంలో చొరబడిన సాంకేతికతను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. 53 మంది రచయిత్రులు రచించిన ఈ కథల్లో ఒకప్పుడు హేళనకు గురైన అంశాలను సమర్థవంతంగా చర్చకు పెట్టారన్నారు. యోధ సంపాదకురాలు బండారు విజయ ప్రసంగిస్తూ అమ్మదనం వెనక వున్న శారీరక, మానసిక హింసలను యోధ పుస్తకం వెలికితీసిందన్నారు. ఈ సభలో కవి శ్రీరామ కవచం సాగర్, నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ కథలను సమీక్షించారు. కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత్రి పాలపర్తి జ్యోతిష్మతి, ఎ.ఆంజనేయులు, మందవరపు హైమావతి, జన సాహితీ కార్యదర్శి ప్రసన్న, బా రహంతుల్లా, చందలూరి నారాయణ, బొమ్మరిల్లు ఖాసిం ప్రసంగించారు.

బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

- సిపిఎం జిల్లా ప్రథమ మహాసభ తీర్మానం
- పార్టీ జిల్లా కార్యదర్శిగా గంగయ్య ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి-బాపట్ల



సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

బాపట్ల జిల్లా సమగ్రాభివద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని సిపిఎం బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ తీర్మానించింది. సిపిఎం బాపట్ల జిల్లా ప్రథమ మహాసభల ముగింపు రోజైన ఆదివారం బాపట్లలోని సీతారాం ఏచూరి నగర్‌లో (ఎమ్మెస్సార్ కళ్యాణమండపం) జరిగిన ప్రతినిధుల సభలో నిర్వహించారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు మాట్లాడారు. బాపట్లలో జరిగిన ఈ ప్రథమ మహాసభలు బాపట్ల చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. పాలకవర్గాలకు వ్యతిరేకంగా నిలబడి పేద ప్రజలందరినీ సమీకరించి పోరాటాలు చేసిన చరిత్ర బాపట్ల ప్రాంత కమ్యూనిస్టు యోధులకు ఉందన్నారు. మోడీ అవినీతికి వ్యతిరేకంగా నిలబడి మాట్లాడుతోంది సిపిఎం ఒక్కటేనని చెప్పారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యలు మన సమస్యలుగా భావించి.. వాటి పరిష్కారం దిశగా నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి పోరాడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సిపిఎం బలపరిచే అభ్యర్థుల గెలుపునకు కషి చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో విలీనం (మిడ్జ్)పై గతంలో ఉన్న విధానాన్ని కొనసాగించాలన్నారు. యువతలో, కళాశాల విద్యార్థుల్లో నాయకత్వాన్ని పెంపొందించే దిశగా, సిపిఎం పట్ల ఆకర్షితులను చేయాలన్నారు.

తొలుత పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు ఆవిష్కరించారు. కామ్రేడ్ ఏచూరి సీతారాం చిత్రపటానికి పూలమాల వేసి.. పార్టీ నాయకులు నివాళులర్పించారు. సభకు ముందు ప్రజానాట్యమండలి కళాకారులు కిరణ్ బొనిగల సుబ్బారావు విప్లవ గీతాలను ఆలపించారు. నాలుగేళ్ల చిన్నారి బొనిగల ఆద్యశ్రీ భరతనాట్యం సభికులను ఆకట్టుకుంది. సభకు అధ్యక్ష వర్గంగా సిహెచ్.మజుందార్, ఎం.ఆంజనేయులు, ఝాన్సీ వ్యవహరించారు.

సభలో ఆమోదించిన తీర్మానాలు..

- కౌలు రైతుల అభ్యున్నతి కోసం పనిచేయాలి. కౌలు రైతు చట్టం చేయాలి. కౌలు రైతుల ఆత్మహత్యలను నివారించాలి.
- జిల్లాలో రైతు సమస్యలు, సాగు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి.
- బాపట్ల జిల్లా సమగ్ర అభివద్ధికి కషి చేయాలి.
- చేనేత ఇతర వత్తిదారుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దష్టి పెట్టాలి.
- యువజనులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి
- వ్యవసాయ కార్మికుల కోసం ఉపాధి చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలి.
- మహిళలపై జరిగే లైంగిక దాడులను అరికట్టాలి.
- కార్మిక సమస్యలు పరిష్కారం కోసం లేబర్ కోర్టును ఏర్పాటు చేయాలి.
- జిల్లా కేంద్రమైన బాపట్లలో ఈఎస్ఐ ఆసుపత్రి నెలకొల్పాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శిగా గంగయ్య



గంగయ్య

సిపిఎం బాపట్ల జిల్లా నూతన కమిటీని 14 మందితో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా సిహెచ్. గంగయ్య మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా టి.కృష్ణమోహన్, సిహెచ్. మజుందార్, ఎన్.బాబూరావు, సిహెచ్.మణిలాల్ ఎన్నికయ్యారు.



కృష్ణమోహన్



మజుందార్



బాబూరావు



మణిలాల్



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్ బాబు

వైసిపి గ్రామ అధ్యక్షులుగా కుందేటి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో వైసిపి నూతన కమిటీ ఎంపిక ఆదివారం చేశారు. గ్రామ నూతన అధ్యక్షునిగా కుందేటి రమేష్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల నాటికి వైసిపి మరింత బలపడి అధికారాన్ని చేపట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం చేసే తప్పిదాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించటాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్లి చైతన్య వంతులుగా చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మొర్ల శ్రీనివాసరావు, ఎంపిపి డివి లలిత కుమారి, నాయకులు చిన్నారి, ఎల్లమంద, మద్దుల గిరిధర్, జంగం వాసు ఉన్నారు.

టిడిపి కార్యకర్త ఆత్మహత్య పట్ల దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని గొర్రెపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త, సోషల్ మీడియా యాక్టివిస్ట్, నారా లోకేష్ అబిమాని, తనకు వ్యక్తిగతంగా ఎంతో సన్నిహితుడైన శ్రీను ఆత్మహత్యకు పాల్పడడం పట్ల మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీను ఆత్మహత్య యత్నం చేసుకున్న విషయం తెలియగానే మంత్రి కుమారుడు గొట్టిపాటి హర్షవర్ధన్ హాస్పిటల్‌కు వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, శ్రీనును బతికించేందుకు హుటాహుటిన మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. ఎంత ఖర్చయినా చివరి క్షణం వరకు శ్రీనును దక్కించుకునేందుకు ఎంతో ప్రయత్నం చేసినట్లు తెలిపారు. కానీ విధివశాత్తు శ్రీను మృతి చెందడంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తున్న శ్రీను బలవన్మరణానికి పాల్పడడం పట్ల మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కష్టం వచ్చినా పార్టీపరంగా, వ్యక్తిగతంగా తాను అండగా ఉంటానని, దయచేసి కార్యకర్తలెవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని అభ్యర్థిస్తున్నట్లు మంత్రి రవికుమార్ తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి - రేపల్లె



గుర్తు తెలియని వ్యక్తి మృతి

మండలంలోని పెనుమూడి వ్యవసాయ తనిఖీ కేంద్రం వద్ద గుర్తు తెలియని మృత దేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 35నుంచి 40ఏళ్ల వయసుగల పురుషుడు మృతి చెంది ఉండటం కలకలం రేపింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మల్లికార్జునరావు తెలిపారు.

సాహితీ మండలి పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

లక్కరాజు శ్రీనివాసరావు రచించిన మహాభారతం జాతీయాలు, సంఘటనలు 'పుస్తకావిష్కరణ సభ సాహితీ మిత్ర మండలి ఆధ్వర్యంలో స్థానిక మారం వారి సేవా సదన్‌లో నిర్వహించారు. వామరాజు వెంకటేశ్వర్లు అతిథులను పరిచయం చేశారు. లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో శాసన పరిశోధకులు జ్యోతి చంద్రమౌళి పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభలో గాడేపల్లి దివాకరదత్తు, చందలూరి నారాయణరావు, అన్నమనేని వెంకట్రావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, ఉబ్బా దేవపాలన, మోటుపల్లి రామదాసు, మోటుపల్లి రామదాసు, పోలిరెడ్డి, మురళీసుధాకర్, శ్రీనివాసరావు, సాంబశివరావు, లక్కరాజు విశ్వమోహన్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం అందజేత



అవార్డు అందుకుంటున్న ఔట్‌రీచ్ వర్కర్ కంద్రాతి దుర్గ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మార్టూరు అవుట్ రిచ్ వర్కర్ కంద్రాతి దుర్గా, పిఇ షేక్ సల్మా ఆదివారం బాపట్లలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ జయమ్మ, బాపట్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. గత 3నెలలుగా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, నియంత్రణ 2017 చట్టంపై 'మీకు తెలుసా ఐఇసి' అవగాహన కార్యక్రమం నిర్వహించడంలో అవుట్ రిచ్ కార్యకర్తగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు దుర్గ ప్రశంస పత్రం అందుకున్నారట్లు తెలిపారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ నుండి సేవలు అందించడం ద్వారా కంద్రాత్రి దుర్గ, షేక్ సల్మా ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అభినందనలు తెలిపారు.

నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన భోజనం

ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి



మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులు

ప్రజాశక్తి - పంగులూరు

పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించడంతోపాటు రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నట్లు బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్ నాగరాణి చెప్పారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో భోజనం తింటారని, ఒక విద్యార్థి కూడా ఇంటిదగ్గర భోజనం తీసుకురారని తెలిపారు. పాఠశాలలో 145బాలురు, 158 బాలికలు కలిపి 303మంది ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పాటిస్తూ మంచి ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని 'ప్రజాశక్తి' శనివారం పరిశీలించింది. మధ్యాహ్న భోజనానికి వచ్చిన విద్యార్థులంతా క్రమశిక్షణగా వరుసలో కూర్చోవడం, ఆహార పదార్థాలను వృధా చేయకుండా తినటం కనిపించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులంతా కష్టపడి పని చేస్తున్నారని, గ్రామస్తులు సహకారం బాగుందని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 8గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4.15 గంటల నుండి 5.15 గంటల వరకు ప్రత్యేక క్లాసులు తీసుకొని బోధిస్తున్నామని చెప్పారు. మంచి ఫలితాలు సాధించడమే తమ లక్ష్యమని, అందుకోసం అహర్నిశలు తాము కష్టపడుతున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

విద్యారంగ సమస్యలపై ఎమ్మెల్సీకి వినతి



ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న ఎపిఎస్‌ఎస్‌టిఎఫ్ సభ్యులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ చిరంజీవిని కలిసి రాష్ట్రంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేసినట్లు భట్టిప్రోలకు చెందిన అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు గుర్రం మురళీ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ 10వ తరగతిలో సిలబస్ భారాన్ని తగ్గించాలని, పాఠశాల రోలుతో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలలో ఇద్దరు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ప్రభుత్వమే అధికారికంగా నవంబర్ 26న సోషల్ స్టడీస్ డే గా ప్రకటించాలని అన్నారు. పాఠ్యాంశాల బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవి కృష్ణారెడ్డి, కూనటి సురేష్ రాంబాబు, మహేష్, రామారావు , శ్రీనివాసరావు ఉన్నారు.

చోరీ ఘటనల నేపథ్యంలో పోలీసుల నిఘా



పట్టణంలో రాత్రి వేళల్లో పోలీసులు బందోబస్తు నిర్వహణ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణం, పరిసర ప్రాంతాల్లో వరుస దొంగతనాలతో పోలీసులు నిఘా పెంచారు. దొంగతనాల నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఏ చిన్న అలికిడి జరిగిన పోలీసులు ఇట్టే వాలిపోతున్నారు. పట్టణంలో పోలీసులు బృంధాలుగా ఏర్పడి రాత్రి పగలు ముమ్మరంగా గస్తీ నిర్వహిస్తున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పోలీసు వాహనాల్లో సైరన్‌తో తిరుగుతునునారు. బస్టాండు, హైవే రోడ్డుపై, వీధుల్లో అపరచితులు, అనుమానితులను అదుపులోకి తీసుకొని వివరాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మహమ్మద్ మోయిన్ పర్యవేక్షణలో సీఐ కృష్ణయ్య, ఎస్ఐ ఖాదర్ భాష, పోలీసు సిబ్బంది గత మూడు వారాలుగా రాత్రి పగలు గస్తీ నిర్వహిస్తున్నారు. వాహనాల్లో డీజిల్ దొంగలు, మని రాబరీ చేసే దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భద్రతపై ప్రజలకు అవగాహన కోసం పోలీసులు మైకుల్లో ప్రచారం చేస్తున్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి మోపిదేవి విజయనిర్మల

రసాభాసగా మండల సమావేశం

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండల సమావేశం రసాబాసగా జరిగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. అధికారులు వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలను వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీపీ దృష్టికి తెచ్చారు. సంబంధిత అధికారులను నిలదీశారు. గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు ఏమి జరుగుతున్న సర్పంచులైన తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి తహశీల్దారు రాకుండా దిగువ స్థాయి సిబ్బందిని పంపించడంపై జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయనిర్మల మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలేమి జరిగిన స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలకు విధిగా సమాచారం ఇవ్వాలని చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. సమావేశంలో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో మోపిదేవి హరనాథ్ బాబు, ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి, వైస్ ఎంపిపి చంటి పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

అవగాహనతోనే ఆరోగ్యవంతమైన సమాజం

ప్రజాశక్తి - కర్లపాలెం

అవగాహనతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ కార్యాలయం ముందు అవగాహన కరపత్రాలు విడుదల చేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో రెడ్‌క్రాస్ కీలకపాత్ర వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పరమానంద కుమార్ మాట్లాడుతూ వ్యాధిపై అవగాహన ఆలోచన కలిగి జీవిత భాగస్వామితోనే ఉంటే ఎయిడ్స్ వ్యాధి దరిదాపులకు రాదని అన్నారు. కార్యక్రమంలో కరెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మల్లికార్జునరెడ్డి, సుబ్రహ్మణ్యం, కాశి పాల్గొన్నారు.

కుప్పకూలి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

జిలేబి కొందామని వచ్చి కుప్పకూలి అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చెరుకుపల్లి సెంటర్లో జరిగింది. చుండూరు మండలం దుండిపాలెంకు చెందిన లంకా భిక్షాలురెడ్డి (48) అనే వ్యక్తి ఆదివారం బంధువుల దినం కార్యక్రమానికి చెరుకుపల్లి వచ్చాడు. భార్య పిల్లలతో ఐలాండ్ సెంటర్లో గల హర్యానా జిలేబి పాయింట్‌కు వచ్చి జిలేబి కొంటూ ఉండగా ఒకసారిగా కుప్పకూలాడు. వెంటనే అతని లేపేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందాడు. గుండె పోటుతో మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు.

సేంద్రీయ వ్యవసాయంలో 'మల్చింగ్' పాత్ర

ప్రజాశక్తి - అద్దంకి

సేంద్రియ పదార్థాలతో నేలను కప్పి సంరక్షించుకునే విధానాన్ని 'మల్చింగ్' అంటారు. దీనివల్ల నేల అభివృద్ధిచెంది సారవంతంగా మారి మొక్కల పెరుగుదలకు, దిగుబడికి తోడ్పడుతుంది. 'మల్చింగ్' విధానంలో నీటి అవసరాన్ని 60శాతం తగ్గించుకోవచ్చు. కలుపు నిర్మూలన జరిగి మొక్కలకు అవసరమైన పోషకాలను నేరుగా వాటికే అందించవచ్చు. సేంద్రియ, అకార్బనిక పదార్థాలు మల్చింగ్‌గా ఉపయోగపడతాయి. సేంద్రియ పదార్థాల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు త్వరగా మగ్గిపోయి సేంద్రియ మల్చింగ్ తయారవుతాయి. నేలలో తేమ నిలకడగా ఉండాలంటే మల్చింగ్ విధానమే ఏకైక మార్గం. మొక్క చుట్టూ వ్యాపించి ఉన్న వేరు వ్యవస్థను ఏదైనా పదార్థంతో కప్పడాన్నే 'మల్చింగ్' అంటారు. ఈ పద్ధతి ద్వారా సాగు నీటిని ఆదా చేయవచ్చు. మల్చింగ్ కోసం వరిపొట్టు, రంపపు పొట్టు, చెరకు పిప్పి, కొబ్బరి పీచు, ఎండిన ఆకులు వంటి ఏ సేంద్రియ (కాలక్రమేణా కుళ్లి భూమిలో కలిసిపోయే) పదార్థంతోనైనా మల్చింగ్ చేయవచ్చు.

మల్చింగ్ విధానాలు - సేంద్రియ మల్చింగ్

ఎండు గడ్డి, ఎండిన ఆకులు, వరిపొట్టు, రంపం పొట్టులను మొక్క చుట్టూ రెండు నుంచి ఐదు అంగుళాల మందంలో వేయాలి. ఇవి పంటకు మల్చింగ్ ఆ తర్వాత సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతాయి.

లాభాలు

భాష్పీభవనం వల్ల కలిగే తేమ వృథాను అరికడుతుంది. నేలకోత తగ్గిస్తుంది. నేల ఉష్ణోగ్రత తీవ్రతను, కలుపును అరికడుతుంది. సూక్ష్మజీవుల సంఖ్య పెంచుతుంది. చలి నుంచి మొక్క వేర్లను కాపాడుతుంది. నేల భౌతిక లక్షణాలను సంరక్షిస్తుంది.

ప్లాస్టిక్ మల్చింగ్

ప్లాస్టిక్ షీటును మొక్క చుట్టు నేలపై కప్పడాన్ని ప్లాస్టిక్మల్చింగ్ అంటారు. దీనివల్ల వేసవిలో ఎండ వేడికి నీరు ఆవిరి కాకుండా ఉంటుంది. నేల తేమను నిలుపుదల చేసుకుంటుంది. కలుపు మొక్కలు నివారణతో పాటు పంట ఏపుగా పెరుగుతుంది. దీనిని కూరగాయల సాగులో ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే దీనిలో ఉపయోగించే ప్లాస్టిక్ షీట్లు పర్యావరణానికి హాని కలిగిస్తాయి.

రబ్బరు మల్చింగ్

ఈ విధానంలో పాత టైర్లు, ఇతర రబ్బరుకు సంబంధించిన పదార్థాలను ఉపయోగిస్తారు.

మల్చింగ్'లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

సేంద్రియ మల్చింగ్ విధానంలో పదార్థాలు కుళ్లడానికి వాతావరణ పరిస్థితులను బట్టి 2నుండి 3 నెలలు పట్టవచ్చు. అందుకే 2 నుంచి 3 నెలలకు ఒకసారి కొత్త మల్చులు తయారు చేసుకోవాలి. మొక్క మొదళ్లకు మరీ దగ్గరగా మల్చులు వేస్తే కాండం అంటుకొని మొక్క కుళ్లిపోయే ప్రమాదం ఉంది. సేంద్రియ మల్చును ఎక్కువ దళసరిగా వేస్తే మొక్కకు నీరు, గాలి లభ్యత తగ్గిపోతుంది. ముందే వేసిన మల్చును నేలలో కలియతిప్పాలి. సేంద్రియ మల్చులకు పోషకాలు అందించే శక్తి ఉండి, నేలను నీరు పట్టి ఉంచే శక్తి కలిగి ఉంటుంది. కాబట్టి దీన్ని వాడటం మంచిది. చలికాలం మొదలయ్యే ముందే మల్చు వేసుకుంటే మొక్క వేర్లను కాపాడి, నేలకు చలి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించుకోవచ్చు. మల్చులకు పురుగు పట్టదు కానీ, ఎక్కువ తడి చేరితే చిన్న చిన్న క్రిములు, శిలీంధ్రాలు రావచ్చు. కాబట్టి, సేంద్రియ మల్చులను ఎండేలాగా తిప్పి గాలి అందే విధంగా చూసుకోవాలి. ప్లాస్టిక్ మల్చించ్ షీట్లు కొనేటప్పుడు ధర, నాణ్యత, మన్నికను చూసి ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.



యోగాసనాలు చేస్తున్న చిన్నారులు

చిన్నారులకు ఉచిత శిక్షణ


ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయ ప్రాంగణం నందు చిన్నారులకు యోగాసనంలో ఉచిత శిక్షణ కటారి సత్యం, కాసా అజయ్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కొంతకాలంగా ప్రతి ఆదివారం ఉదయం 6 గంటలకు ఉచిత యోగా శిక్షణ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. చిన్నారుల శారీరిక, మానసిక వికాసానికి యోగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, చిన్నారుల తల్లిదండ్రులు తెలిపారు.

పవర్ షాక్..!

సర్దుబాటు ఛార్జీల పేరిట అదనపు వసూలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



వినియోగదారులకు విద్యుత్ షాక్ తగలింది. సర్దుబాటు ఛార్జీల పేరిట ట్రూఅప్ ఛార్జీలను ప్రభుత్వం నవంబర్ నెల నుంచే పెంచింది. 15 నెలలు పాటు ఈ బాదుడు కొనసాగనుంది. అధికారంలోకి రాకముందు విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోపోగా ప్రజలపై భారాలు వేసి బాదుడు ప్రారంభించింది. దీంతో నవంబర్ నెల విద్యుత్తు బిల్లులు గతం కంటే అధికంగా రావడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. నష్టాల పేరిట 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు సర్దుబాటు ఛార్జీలను 15 నెలల పాటు వసూలు చేసేందు డిస్కంలకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఇటీవల అనుమతులిచ్చింది. దీంతో 2026 జనవరి వరకూ విద్యుత్ ఛార్జీలతో పాటు అదనపు బాదుడు తప్పదు.

సబ్ డివిజన్ పరిధిలో..

యర్రగొండపాలెం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో యర్రగొండపాలెం మండలంలో గహ వినియోగ కనెక్షన్లు 17 వేల, వాణిజ్య కనెక్షను 713 ఉన్నాయి. పుల్లలచెరువు మండలంలో గహ వినియోగ కనెక్షన్లు 9514, వాణిజ్య కనెక్షను 380 ఉన్నాయి. త్రిపురాంతకం మండలంలో గహ వినియోగ కనెక్షన్లు 13,612, వాణిజ్య కనెక్షను 715 ఉన్నాయి. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను తొమ్మిది సార్లు పెంచింది. దీనికి తోడు ట్రూఆప్ ఛార్జీల పేరిట వినియోగదారులపై భారం మోపింది. 2019కు ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.100 నుంచి రూ.150 వరకూ సామాన్య కుటుంబానికి విద్యుత్ ఛార్జీలు ఉండేవి. కానీ వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అవి రెట్టింపయ్యాయి. 100 నుంచి 150 శాతానికి పెరిగాయి. తాజాగా అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం మళ్లీ అదనపు ఛార్జీల పేరిట భారం వేసింది. యర్రగొండపాలెంనకు చెందిన షేక్ మహబూ బ్ బాషా ఇంటికి అక్టోబర్ ఒకటో తేదీ నాటికి విద్యుత్ బిల్లు రూ.543 రాగా, నవంబర్ నెలలో రూ. 755 విద్యుత్ బిల్లు వచ్చింది. షేక్ చిన్నవలికి చెందిన వెల్డింగ్ షాపుకు అక్టోబర్ నెలలో రూ. 853లు బిల్లు రాగా నవంబర్ నెలలో వెల్డింగ్ పనులు చేయకుండాను రూ. 750లు వచ్చింది. దీంతో ఆ కార్మికులు లబోదిబోమంటున్నాడు. ఇలా గహ, వాణిజ్ఞ పరిశ్రమలకు విద్యుత్ బిల్లులతో సమానంగా ట్రూ అప్ ఛార్జీలు విధించడంతో ప్రజలపై అదనపు భారం పడనుంది. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సర్ ఛార్జీల రూపంలో యూనిట్ ధర రూ.1.50 పైసలు పెంచింది. 30 యూనిట్లలోపు వినియోగిస్తే యూనిట్‌కు రూ.1.90 వసూలు చేస్తున్నారు. ఇలా సరుబాబు ఛార్జీలతో అది రూ.3.20కు పెరగనుంది. అలాగే 400 యూనిట్ల వరకూ ఖర్చుచేసే వినియోగదారుడికి ఇప్పటి వరకూ యూనిట్‌కు రూ.9.75 వసూలు చేస్తుండగా ఇక నుంచి రూ.12.30 పైసల వరకూ పెరగనుంది. ఈ లెక్కన సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడనుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ ఛార్జీలు పెంచడం దారుణం

షేక్ చిన్నవలి, యర్రగొండపాలెం

విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం ఛార్జీలు పెంచడం దారుణం. గతం కంటే ఈనెలలో విద్యుత్ బిల్లులు వినియోగదారులకు అదనంగా వచ్చాయి. దీంతో చిరు వ్యాపారులకు ఇది పెనుభారంగా మారుతుంది. విద్యుత్ చార్జీలు పెంచడం దారుణం.

ప్రభుత్వమే భరించాలి

టంగుటూరి సత్యనారాయణ, సిపిఎం కార్యదర్శి, యర్రగొండపాలెం

సర్ధుబాటు చార్జీల పేరిట ప్రజలపై భారం వేయకుండా ప్రభుత్వమే భరించాలి. ఇప్పటికే నిత్యావసర ధరలతో సామాన్యుడి జీవనం భారంగా మారింది. అదనపు చార్జీలతో పేదలు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. సర్ధుబాటు చార్జీలను ప్రభుత్వమే భరించాలి. వినియోగదారులను ఆదుకోవాలి.

నిరాశ మిగిల్చిన ఖరీఫ్... రబీపైనే ఆశలు

నష్టాలతో కుదేలవుతున్న రైతన్నలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఖరీఫ్ సాగులో తీవ్ర వర్షాభావంతో వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని అన్నదాతల ఆశలు ఆవిరయ్యాయి. సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిసినప్పుడు అతిగా కురవడంతో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలన్నీ అన్నదాతలకు ఆర్థిక నష్టాలను మిగిల్చాయి. ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులు వరుణుడిపై ఆశలు పెట్టుకొని పంటల సాగులో నిమగ్నమయ్యారు. ఇప్పటికే రబీ సీజనులో శనగ, మినుము, జొన్న, పత్తి, కందితో పాటు కూరగాయాల సాగు అధికంగా వుంది. అయితే ఆశించిన వర్షపాతం నమోదు కాకపోవడంతో పంటల దిగుబడి ప్రశ్నార్థకంగా మారింది. వర్షాభావం పరిస్థితి ఇలాగే కొనసాగితే పంటలు ఎండిపోయి తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం వుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సాగులో ఉన్న పంటలను కాపాడుకునేందుకు రైతన్నలు వర్షంకోసం ఎదురుచూస్తున్నారు.

సబ్ డివిజన్ పరిధిలో ఖరీఫ్‌లో యర్రగొండపాలెం మండలంలో 19,065 ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 21,111 ఎకరాల్లో సాగయ్యాయి. పుల్లలచెరువు మండలంలో 25,127 ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 23,514 ఎకరాల్లో సాగు చేశారు. త్రిపురాంతకం మండలంలో 19,710 ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 16,534 ఎకరాల్లో సాగయ్యాయి. పెద్దదోర్నాల మండలంలో 11,734 ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 7,721 ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుత రబీ సీజన్‌లో యర్రగొండపాలెం మండలంలో 1,195 ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 153 ఎకరాల్లో సాగయ్యాయి. పుల్లలచెరువు మండలంలో 5,256 ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 177 ఎకరాల్లో సాగయ్యాయి. త్రిపురాంతకం మండలంలో 8,131 ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 294 ఎకరాల్లో సాగు చేశారు. పెద్దదోర్నాల మండలంలో 3,902 ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 2,035 ఎకరాల్లో ఇప్పటికి వివిధ రకాల పంటలు సాగయ్యాయి.

రైతాంగాన్ని ఆదుకోవాలి

వాతావరణ అననుకూల పరిస్థితుల మధ్య ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ రైతాంగానికి నిరాశ మిగిల్చింది. ఇదే క్రమంలో రైతులు రబీ సీజన్‌పై ఆశలు పెట్టుకున్నారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో రబీ సీజన్‌లో కూడా రైతులు పంటలు వేయలేని పరిస్థితి నెలకొంది. తమ భూములను సాగుకు సిద్ధం చేసుకొని వర్షం కోసం ఎదురు చూడాల్సి వస్తోందని వాపోతున్నారు. దీనికి తోడు రబీ పంటలకు బీమా ప్రీమియంను కూడా సాగుదారులే చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఎరువుల ధరలు పెరిగాయి. దీంతో పంటలు వేయడమే గగనంగా మారింది.



రైతులు సాగు చేసిన పత్తి తోట



నీటి కోసం ఎదురు చూస్తున్న మిరప తోట

పత్తి పంటకు నష్టం వాటిల్లుతుంది

ఇప్పటికే పత్తి పంట సాగుచేసిన రైతులు వర్షం కురవకపోవడంతో ఆందోళనతో వున్నారు. మరి కొద్ది రోజుల్లో వర్షం కురవకపోతే పత్తి పంటకు నష్టం వాటిల్లుతుంది. గత ఖరీఫ్ సీజనులో కూడా అరకొర వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి.



రామావత్ బాలు నాయక్, రైతు, పిల్లికుంట తాండా

వర్షంకోసం ఎదురుచూపు

సుమారు ఐదు ఎకరాల్లో వేర్వేరుగా మిర్చి, మినుము సాగు చేశా.. ఇప్పటికే బెట్టతో పంటలకు నష్టం జరుగుతోంది. 15 రోజుల్లో వర్షం కురవకపోతే పంటలు ఎండిపోతాయి. మిరప సాగుపై ఆశతో అన్నదా తలు పెట్టుబడులు పెట్టారు. వర్షం కోసం ఎదురుచూ స్తున్నాం.



రామావత్ బాలు నాయక్, రైతు, పెద్దపిఆర్‌సి తాండా

బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి

ఈ పాటికే రైతులు నష్టాల్లో కూరుకుపోయారు. రబీ పరిస్థితి అంతే ఉంది. ఈ క్రమంలో రబీ పంటలకు బీమా ప్రీమియాన్ని రైతులే చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో రైతాంగానికి ఇది భారంగా మారనుంది. అలాగే పెరిగిన ఎరువులతో రైతులు సతమతమవుతున్నారు. సాగు చేసిన పంటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.



గోసుల సుబ్బారాయుడు, రైతు, వీరాయిపాలెం



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి

ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించడంలో సిపిఎం అగ్రగామిగా ఉందని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి పేర్కొన్నారు. సిపిఎం మార్కాపురం పట్టణం 10వ మహాసభ స్థానిక ఎన్జీవో హోమ్‌లో డికెఎం రఫీ, జి.శార అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ మహాసభలకు జివి కొండారెడ్డి, ఎం రమేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పోరాటాలకు సిపిఎం వేగుచుక్కలా ఉందన్నారు. పశ్చిమ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉందని, ఈ ప్రాంత అభివద్ధి పట్ల పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, పాలకుల వైఖరిని ఎండగడుతూ సిపిఎం ప్రజల పక్షాన నిలబడుతోందని అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, దళితులు, రైతులు, మహిళలు, యువజనుల సమస్యలపై పోరాడుతూ వారందరినీ ఐక్యం చేస్తూ సిపిఎం పోరాడుతోందని చెప్పారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని సిఎం చంద్రబాబు ప్రభుత్వాలు ప్రైవేటీకరణ జపం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశంలోని జాతి సంపదనంతా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. పశ్చిమ ప్రాంత అభివద్ధి కారణమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 28 సంవత్సరాలైనా ఇప్పటికీ పూర్తి చేయకుండా పశ్చిమ ప్రాంత ప్రజల పట్ల పాలకులు వివక్ష చూపిస్తున్నారని విమర్శించారు. అరకొరగా నిధులను బడ్జెట్లో కేటాయించి కాంట్రాక్టర్ల జేబులు నింపుతున్నారన్నారు. ప్రాజెక్టును పూర్తి చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు. వెలిగొండను వెంటనే పూర్తి చేయాలని, వెలిగొండ కోసం భవిష్యత్తులో సిపిఎం కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, పట్టణ కార్యదర్శి డి సోమయ్య, పి రూబెన్, జె రాజు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్.కె నన్నెషా, కె కాశయ్య, జె నాగరాజు, షేక్ కరిముల్లా, షేక్ మహబూబ్ బాషా, పి మల్లికార్జున, ఏనుగుల సురేష్‌కుమార్, ఏనుగుల రవికుమార్, కన్నమనేని వీర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

- రూ.700 కోట్లు కేటాయించాలి
- సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 700 కోట్లు కేటాయించాలని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఒంగోలు నగర కమిటీ సమావేశం కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1876లో మున్సిపాలిటీ ఏర్పడి 148 సంవత్సరాలు అయిందని, 2012లో నగరపాలక సంస్థగా మారిందన్నారు. మున్సిపల్ ఏరియాగా 25 చదరపు కిలోమీటర్లు మాస్టర్ ప్లాన్ ఏరియా 48 68 చదరపు కిలోమీటర్లు విలీన గ్రామాలు కలిపి 126.26 చదరపు కిలోమీటర్లు విస్తరించిందనానరు. 2.50 లక్షలకు జనాభా పెరిగిందని, 50 డివిజన్లు, 70 సచివాలయాలు ఉన్నాయన్నారు. నగర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక ఏర్పాటు చేసి కృషి చేయాల్సి ఉందన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇన్నేళ్లు అయినా మురుగునీరు పారుదలకు సమగ్ర ప్రణాళికతో కృషి చేయనందున అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. కొద్దిపాటి వర్షాలకే రోడ్లన్ని చెరువులా మారి జలమయమవుతున్నాయన్నారు. నగరంలో వస్తున్న మురుగు నీరు అవుట్‌లెట్ ద్వారా బయటకు పంపే ప్లాన్ కూడా నగర పాలక సంస్థ చేయలేకపోతుందన్నారు. ఉన్న డ్రైన్లు ప్లాన్ ప్రకారం కట్టనందున ఎక్కడ మురుగు అక్కడే నిలిచిపోతుందన్నారు. మురుగునీరు తొలగించే పేరుతో షాపుల వద్ద డ్రైన్లు పగులగొట్టి షింట్ ఎత్తివేయకుండా నెలల తరబడి కాలయాపన చేస్తున్నారన్నారు. వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, తక్షణమే మురుగును తొలగించాలన్నారు. నగరంలో వస్తున్న మురుగును అవుట్‌లెట్ ద్వారా బయటకు పంపించాలన్నారు. పట్టణాల అభివృద్ధి పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ సిటీలో ఒంగోలు నగరాన్ని గుర్తించారన్నారు. కానీ నిధులు ఇవ్వలేదన్నారు. డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు , జిల్లా మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవతో ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని కోరారు. . కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర నాయకులు ఎస్‌డి హుస్సేన్, బి.వి రావు ,టి మహేష్, కె. శ్రీనివాసరావు, దారా వెంకటేశ్వర్లు, జి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

స్టాక్‌మార్కెట్ పెట్టుబడుల పేరిట

సైబర్ నేరగాళ్ల మోసాలు

- జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్పీ తుషార్ డూడి



ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో వచ్చే తెలియని లింక్ లు క్లిక్ చెయ్యవద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదివారం సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.ప్రజలు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎస్పీ హెచ్చరించారు. ఆఫర్లు, లాభాల పేరుతో నమ్మించి సైబర్ నేరగాళ్లు. డబ్బులు కాజేస్తున్నారన్నారు. నకిలీ వెబ్ సైట్లతో లాభాల ఆశచూపి బ్యాంకు ఖాతాలు ఖాళీ చేస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో ఆన్ లైన్ స్టాక్ పెట్టుబడుల మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని ఒక వ్యక్తికి వాట్సాప్ లో స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ఓ లింక్ వచ్చింది. ఆన్లైన్ ట్రేడింగ్, ఐపీఓలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా అధిక లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో బాధితుడు తన ఆధార్, పాన్ కార్డ్ వివరాలతో ట్రేడింగ్ అకౌంట్ తెరిచాడు. మొదటగా సైబర్ కేటుగాళ్లు చెప్పిన విధంగా కొంత మొత్తం డిపాజిట్ చేశాడు. నకిలీ ట్రేడింగ్ ఖాతాలో లాభాలు వచ్చినట్లు చూపించారు. అది నమ్మిన బాధితుడు బల్క్ ట్రేడింగ్లో భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టాడు. ఒక వారం రోజులు స్టాక్స్ కలిగి ఉంటే, మంచి లాభాలు వస్తాయని మరోసారి నమ్మించారు. బాధితునికి లాభాలు కలిపి మొత్తం సుమారు రూ.40 లక్షలు చూపించారు. ఆ డబ్బును విత్ డ్రా చేసుకునే ప్రయత్నం చేయడంతో సాధ్యం కాలేదు. విత్ డ్రా చేసుకోవాలంటే మరింత డబ్బు పెట్టుబడి పెట్టాలని, కమీషన్ ఇతర చార్జీల పేరుతో మరింత డబ్బు ట్రాన్స్ఫర్ చేయాలని ఒత్తిడి చేశారు. దీంతో మోసపోయానని గ్రహించి స్టేషన్లో పిర్యాదు చేశాడు.జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ నేరాలు జరుగు విధానం గురించి అవగాహన ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చునన్నారు. వాట్సాప్, టెలిగ్రామ్ లలో వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. మోసపూరిత మాటలు విని ఇన్వెస్టిమెంట్స్ చేయడం వల్ల, అత్యాశతో చాలా మంది వారి విలువైన డబ్బును పోగొట్టుకుంటున్నారు. మీ అత్యాశ మోసగాళ్ళకు అవకాశంగా మారుతుందని తెలిపారు. సైబర్ కేటుగాళ్ళతో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్నారు. డబ్బులు ఎవరికి ఊరికేరావు. మీ కష్టార్జితం సైబర్ నేరస్థులకు పోనివ్వొద్దని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయడం ద్వారా లేదా పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను చాలా వరకు తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు.

పండ్ల తోటల రైతులకు రాయితీలు

- హైబ్రీడ్ కూరగాయల పథకం అమలు
- 90 ఫారమ్ పాండ్స్ నిర్మాణం
- జిల్లా ఉద్యాన అధికారి వైఎంఎస్‌వివిస్ గోపీచంద్





పండ్ల తోటల రైతులకు రాయితీలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఉద్యాన రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్నట్లు జిల్లా ఉద్యాన అధికారి వైఎంఎన్‌వివిస్ గోపీచంద్ తెలిపారు. జిల్లా సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకంలో పండ్ల తోట సాగు చేస్తున్న రైతులకు రాయితీలు ఇస్తున్నామన్నారు. హైబ్రీడ్ కూరగాయల పథకంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. పండ్ల తోటలలో నీరు నిల్వ చేయటానికి 90 ఫారమ్ పాండ్స్ నిర్మిస్తున్నామన్నారు. ఉద్యాన యాంత్రీకరణ పథకంలో 50 శాతం రాయితీపై 354 యంత్రాలు రైతులకు అందజేస్తామన్నారు. జిల్లా ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న రాయితీలను డిహెచ్‌ఓ ప్రజాశక్తికి వివరించారు. అవన్నీ ఆయన మాటల్లోనే..

రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లాలోని ఉద్యాన రైతులకు అవసరమైన రాయితీలు అందించేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించేందుకు చర్యలు చేపడుతున్నా.

జిల్లా సమగ్ర ఉద్యాన పంటల అభివద్ధి మిషన్ (ఎంఐడిహెచ్) 2024-25లో కొత్తగా పండ్ల తోటలు సాగు చేసే రైతులకు 40 శాతం రాయితీతో పండ్ల తోటల సాగుకు 402.00 హెక్టార్లల్లో రూ.83.82 లక్షలకు కార్యాచరణ ప్రణాళిక ఆమోదించాం. ఇప్పటి వరకు 194.46 హెక్టార్లల్లో లబ్ధిదారుల రుల ఎంపిక చేశాం. 75, 90 శాతం రాయితీపై రెండవ, మూడవ సంవత్సరం పండ్ల తోటల నిర్వహణకు 613.93 హెక్టార్లకు రూ. 24.68 లక్షలకుకార్యాచరణ ప్రణాళిక ఆమోదించాం. 550.60 హెక్టార్లల్లో లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశాం

90 ఫారం పాండ్స్ నిర్మాణం

పండ్ల తోటలలో నీరు నిల్వ చేయటానికి 90 ఫారం పాండ్స్ (నీటి కుంటలు) నిర్మాణానికి రూ.75,000లు చొప్పున రూ.32.25 లక్షలకు కార్యాచరణ ప్రణాళిక ఆమోదించాం. 4 కమ్యూనిటి ఫారం పాండ్ (నీటి కుంట) నిర్మాణానికి రూ.80 లక్షలకు కార్యాచరణ ప్రణాళిక ఆమోదించాం. ఇప్పటి వరకు 22 ఫారం పాండ్స్ నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇచ్చాం. రక్షిత వ్యవసాయ పథకంలో 50 శాతం రాయితీపై అధిక విలువ కలిగిన కూరగాయలు, పూల తోటల సంవత్సరం పొడవున సాగు చేయటానికి 3.90 హెక్టార్లలో రూ.1.41 కోట్లకు కార్యాచరణ ప్రణాళిక ఆమోదించాం. దానిమ్మ తోటల్లో రక్షణ వలలకు 62.50 హెక్టార్లలో రూ.20.73 లక్షలకు కార్య ప్రణాళిక ఆమోదించబడినది. కాగా 2.40 హె.లలో లబ్దిదారులను గుర్తించాం.

హైబ్రీడ్ కూరగాయల విస్తరణ పథకం

హైబ్రీడ్ కూరగాయల విస్తరణ పథకంలో ఒక హెక్టారుకు రూ.20 వేలు చొప్పున ఆర్థిక సహాయంతో 137 హెక్టార్లలో రూ.27.40 లక్షలకు కార్యాచరణ ప్రణాళిక ఆమోదించాం. ఇప్పటి వరకు 7.20 హెక్టార్లల్లో లబ్దిదారులను ఎంపిక చేశాం. పూల తోటల సాగు విధకంలో ఒక హెక్టారుకు రూ.16 వేలు చొప్పున ఆర్థిక సహాయంతో 260.00 హెక్టార్లలో రూ.41.60 లక్షలకు కార్యాచరణ ప్రణాళిక ఆమోదించాం 11.85 హెక్టార్లల్లో లబ్దిదారుల ఎంపిక పూర్తి అయింది.

50 శాతం రాయితీపై..

ఉద్యాన యాంత్రీకరణ పథకంలో 50 శాతం రాయితీపై 354 (మిని ట్రాక్టర్లు, ఫ్లవర్ బిల్లర్లు, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు) రూ.69.00 లక్షలకు కార్య ప్రణాళిక ఆమోదించాం. సమీకత పోషక నిర్వహణ, సమీకత సస్యరక్షణలో 50 హెక్టార్లలో రూ.0.60 లక్షలకు కార్య ప్రణాళిక ఆమోదించాం.